Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా

శుక్రవారం, 01మే 2026 పేజీలు 4:

## అంజన్నకు సివిల్ జడ్జి ప్రత్యేక పూజలు



**ప్రజాదీర్పు, మల్యాల, ఏప్రిల్ 30 :** జగిత్యాల జిల్లాలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం, భక్తుల కొంగుబంగారం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని మెట్‌పల్లి జూనియర్ సివిల్ జడ్జి కమ్ ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజి ‌స్ట్రేట్ వినుకొండ మాధవి గురు వారం సంద ర్శించారు. క్షేత్రానికి చేరు కున్న ఆమెకు ఆలయ అధికారులు, అర్చకులు సంప్ర దాయబద్ధంగా స్వాగ˘తం పలికారు. అనంతరం ఆమె స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వ హించారు.దర్శనానంతరం ఆలయ మండపంలో అర్చకులు ఆమెకు వేదోక్త ఆశీర్వచనం పలికి, స్వామి వారి శేష˘వస్త్రం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ పాల్గొని జడ్జి కి క్షేత్ర విశిష్టతను, ఆలయ అభివృద్ధి పనులను వివరించారు. ఈ పర్యటనలో ఆలయ సిబ్బంది మరియు పోలీస్ యంత్రాంగం పాల్గొన్నారు.




## హుజురాబాద్ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడండి

- డంపింగ్ యార్డ్ రద్దు చేయాలిని మంత్రి వర్గానికి వినతి పత్రం అందజేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

2 లో

# మందు బాబులకు సంకెళ్లు



## మద్యం సేవించి వాహనం నడిపిన వారికి జైలుశిక్ష

**ప్రజాదీర్పు, కరీంనగర్ ఏప్రిల్ 30** రోడ్డు భద్రతా నిబంధనలను ఉల్లంఘించి, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ముగ్గురు వ్యక్తులకు గౌరవ న్యాయస్థానం నలుగురిలో ఒకరికి 14 రోజుల జైలు శిక్ష , మరో ముగ్గరికి 07 రోజుల జైలు శిక్ష విధించింది. పోలీసుల తనిఖీల్లో పట్టుబడిన వీరిని న్యాయమూర్తి ముందు హాజరుపరచగా, నేరం రుజువు కావడంతో ఈ తీర్పు వెలువడిందికరీంనగర్ పూడూరు కి చెందిన మామిడి కమల్ (25), 07 రోజుల జైలు శిక్షరామగుండం కి చెందిన సయ్యద్ మజీద్ (30), 07 రోజుల జైలు శిక్షపెద్దపల్లి జిల్లా కాసులపట్టికి చెందిన గుంజ సాగర్ (20), 07 రోజుల జైలు శిక్షకరీంనగర్ వల్లంపహాడ్ కి చెందిన బొమ్మకంటి ప్రవీణ్ కుమార్ (40) 14 రోజుల జైలు శిక్షనాల్గవ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ (ఎక్సైజ్ కోర్టు) నిందితులకు ఈ జైలు శిక్ష విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పోలీసులు నిందితులను జైలుకు తరలించారు



## కన్నుల పండుగ నాంపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం..

- పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.
- స్వామి వారికి ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలను సమర్పించిన విప్.

3 లో



# హుజురాబాద్ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడండి

**- డంపింగ్ యార్డ్ రద్దు చేయాలిని మంత్రి వర్గానికి వినతి పత్రం అందజేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

ప్రజాతీర్పు, హుజురాబాద్ ( ఏప్రిల్ 30)

హుజురాబాద్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ అంశంపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను వివరంగా వివరిస్తూ, ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, జీవన ప్రమాణాలపై ప్రత్యక్ష ప్రభావం చూపే అంశమని తెలిపారు.గ్రామాలు, పట్టణాలకు సమీపంలో చెత్త నిల్వ చేయడం వల్ల దుర్వాసన, కాలుష్యం పెరగడంభూగర్భ జలాలు కలుషితం కావడం వల్ల తాగునీటి సమస్యలు తలెత్తడం దోమలు, ఈగలు పెరిగి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం పిల్లలు, వృద్ధులు, గర్భిణీల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పరిసర ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు పడిపోవడం, భూముల విలువ తగ్గడంహుజురాబాద్ ప్రజల అభి .ప్రాయాలను ప్రతిబింబిస్తూ డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని మంత్రి వర్గానికి ఎమ్మెల్యే వినతి పత్రం సమర్పించారు. ఈ వినతి పత్రాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు దుద్దిళ్ల శ్రీధర్ బాబు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అడ్లూరి లక్ష్మణ్ కి అందజేశారు.హుజురాబాద్ ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు దృష్ట్యా డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని ప్రభుత్వం పునరాలోచించి వెంటనే రద్దు చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన తాను ఎప్పుడూ ముందుండి పోరా డుతానని ఆయన స్పష్టం చేశారు





## ఎండల వేళ అప్రమత్తంగా ఉండాలి

ప్రజాతీర్పు, హుజురాబాద్ (ఏప్రిల్ 30)

మండుతున్న ఎండల దృష్ట్యా ప్రజలు ఆరోగ్య పట్ల అప్రమత్తంగా ఉండాలని హుజురాబాద్ 19వ వార్డు కౌన్సిలర్ గోస్కుల రాజ్‌కుమార్ సూచించారు. బుధవారం డిప్యూటీ డీఎంహెచ్వో సహకారంతో వార్డు ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. వేసవిలో శరీరంలోని నీటి శాతాన్ని కాపాడుకోవడానికి ఓఆర్ఎస్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎండలో బయటకు వెళ్లే సమయంలో నీటిలో ఓఆర్ఎస్ కలిపి తాగడం వల్ల అలసట తగ్గుతుందని, డీహైడ్రేషన్ సమస్య తలెత్తకుండా ఉంటుందని వివరించారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు ఎండల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జరీనా, హెల్త్ అసిస్టెంట్ సత్యం, ఆశా వర్కర్ శారద తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం

ప్రజాతీర్పు, మల్లాపూర్ 30:

మల్లాపూర్ ఆదర్శ పాఠశాల పదవ తరగతి టాపర్స్

సెవ్వ రిశ్వంత్,బొక్కల చరణ్య, చిట్ల రాఘవి మల్లాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఆధ్వర్యంలో భా.రా.స పార్టీ ముఖ్య నాయకులు కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. యువత చిన్న వయసు నుండే చదువు పై ఆసక్తి పెంపొందించుకొని శ్రద్ధ తో, పట్టుదల తో ఉన్నత చదువులు చదివి జీవితం లో స్థిరపడాలని కోరి,మాజీ వార్డు సభ్యులు బొక్కల చరణ్య తండ్రి అయిన బొక్కల నాగరాజు ను అభినందించారు.ఈ కార్యక్రమం లో మల్లాపూర్ మండల గౌడ సంఘం అధ్యక్షులు ముద్దం శరత్ గౌడ్,భా.రా.స పట్టణ అధ్యక్షులు బండి లింగ స్వామి గౌడ్, పెద్దిరెడ్డి లక్ష్మణ్,నల్ల రాజేశ్వర్,ఉయ్యాల లక్ష్మణ్,ఎదులపురం శంఖర్,అల్లెపు నరేష్,తొట్ల భూమ రెడ్డి, మకిలి రాకేష్,సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.మల్లాపూర్ మోడల్ స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు..సేవ్వ రిషివంత్,బొక్కల చరణ్య వీడీసీ చైర్మన్ సంగ రాజన్న, కమిటీ సభ్యులు ఇల్లేందుల తుక్కారం, సుంకేట్ జీవన్ రెడీ, ముస్కారి రమేష్, ముద్దం శ్రీధర్, ఏనుగంటి రాజాం, కొత్తూరి రాజాం, ముత్యాల రాజేష్, వెల్మలారాజారెడ్డి, లింబారెడ్డి, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న పంట దగ్ధం

ప్రజాతీర్పు, మల్లాపూర్ 30:

అగ్ని ప్రమాదంలో ప్రమాదవశాత్తు మొక్కజొన్న పంట దగ్ధమైన ఘటన మండలంలోని రేగుంట గ్రామంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా బాధితుడు కలసాని రాజన్న తెలిపిన వివరాల ప్రకారం.. తనకున్న వ్యవసాయ ఒక ఎకరం భూమిలో మొక్కజొన్న పంటను సాగు చేశాడు. గురువారం ఉదయం మొక్కజొన్నను తెంపి ఇంటికి వెళ్లారు. సాయంత్రం పూట పంటను కుప్పగా వేసేందుకు తోటలోకి వెళ్ళగా అక్కడ గుర్తుతెలియని వ్యక్తి చెత్త కుప్పలను కాల్చ క్రమంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగి, మంటలు ఆర్పే క్రమంలో మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమైంది. సుమారు 1 లక్షా వేల రూపాయల నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని బాధితుడు వాపోయాడు.

## వైభవంగా లక్ష్మి -నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు



ప్రజాతీర్పు, మల్లాపూర్ 30:

మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీలకు చెందిన నాయకులు అధికారులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓబులాపూర్ గ్రామ సర్పంచ్ తోట మాధురి-రాజారెడ్డి మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ను, ఎంపీడీవో జగదీష్ ను, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ని,ప్రెస్ మిత్రులను శాలువాల తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అలిశెట్టి రవి, మండల గౌడ సంఘం అధ్యక్షులు ముద్దం శరత్ గౌడ్, నాయకులు బండి లింగ స్వామి గౌడ్, కుంట రాజు గౌడ్ సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి,భక్తులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల కృషితో విద్యార్థుల ఘన విజయం.

ప్రజాతీర్పు,రాయికల్, ఏప్రిల్ 30



పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చడం వెనుక ఉపాధ్యాయుల కృషి అభినంద నీయమని మైతాపూర్ గ్రామ సర్పంచ్ తలారి నాగమణి అన్నారు. గురువారం రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను సర్పంచ్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పాఠశాలలోని ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ఇదే పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రణయ్, ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శ్యామల, నాయకుడు తలారి రాజేష్, ఉపాధ్యాయులు వేముల మధులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కప్ క్రికెట్ కిట్లను క్రీడాకారులకు అందజేసిన చల్మెడ




ప్రజాతీర్పు, వేములవాడ అర్బన్ ఏప్రిల్ 30

యువ క్రీడాకారులను ప్రోత్సహించడానికి కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించగా ఇటీవల దిగ్విజయంగా ముగిసింది. ఇందులో భాగంగా పాల్గొన్న జట్లకు ప్రోత్సాహకంగా ఉండేందుకు వేములవాడ అర్బన్ మండలంలోని ఆరు జట్ల క్రికెట్ క్రీడాకారులకు గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కెసిఆర్ కప్ తో క్రికెట్ క్రీడాకారులకు క్రీడా స్ఫూర్తి పెంపొందడమే కాకుండా గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారులు తమ ప్రతిభను చాటారన్నారు. టోర్నమెంట్ లో పాల్గొన్న అన్ని జట్లకు క్రికెట్ కిట్లను అందజేసి వారికి ప్రోత్సాహంగా ఉండడమే కాకుండా భవిష్యత్తులో ఇలాంటి క్రీడలను ప్రోత్సహించి క్రీడాకారులను వెలికి తీస్తామని తెలిపారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపేందుకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎప్పుడు ముందున్నారని గుర్తు చేశారు. క్రికెట్ ఏ కాకుండా భవిష్యత్తులో కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ల నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహిస్తామని తెలిపారు. వారి వెంట సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, మాజీ జడ్పీటీసీ మ్యకల రవి, సర్పంచులు రెడ్డవేణి పరశురామ్, ఉరడి సునీత రాజిరెడ్డి, ముత్త సంజన మహేష్, ఉప సర్పంచ్ ఈర్నల రాజు సీనియర్ నాయకులు రంగు రాములు, వెంకటరమణ, సందీప్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్, బండారి శ్రీనివాస్, హరికృష్ణ, కట్టతిరుపతి, ఎర్రం రవి, రాజశేఖర్, నాగార్జున, సాయి గౌడ్, పార్లపెల్లి రవి, నరేష్, బాలరాజు, ఆదిత్య, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

Bhavani Publication Trust
ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
శుక్రవారం, 01 మే, 2026

# కన్నుల పండుగ నాంపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం..

**పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**
**స్వామి వారికి ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలను సమర్పించిన విప్.**



ప్రజాతీర్పు,వేములవాడ

వేములవాడ పట్టణంలోని నాంపల్లి గుట్టలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా మరియు కన్నుల పండువగా జరిగింది. వైశాఖ శుద్ధ చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకుని, ఉదయం నుండే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలిరావడంతో గుట్ట అంతా భక్తి ప్రపత్తులతో మార్మోగిపోయింది. ఆలయాన్ని అత్యంత సుందరంగా పూలమాలలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. అర్చకుల వేద మంత్రోచ్ఛారణలు, భక్తుల జయజయధ్వానాల మధ్య స్వామివారి కల్యాణ క్రతువు శాస్త్రోక్తంగా కొనసాగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించి, భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రమాదేవి ఎమ్మెల్యేను సాదరంగా ఆహ్వానించి, ఆలయ సాంప్రదాయం ప్రకారం పట్టువస్త్రాలను అందజేశారు. అనంతరం వేద పండితులు, అర్చకులు మంత్రోచ్ఛారణల నడుమ కల్యాణ తంతును పూర్తి చేశారు. ఈ అద్భుత ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు ఎంతో ఆసక్తిగా వేచి చూడగా, కల్యాణం పూర్తయ్యాక స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. కల్యాణ వేడుక ముగిసిన తర్వాత, ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు శేషవస్త్రాలను ప్రదానం చేసి, స్వామివారి లడ్డూ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, నాంపల్లి గుట్టను భక్తులకు మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు, సిబ్బంది పటిష్టమైన ఏర్పాట్లు చేశారని వారు ప్రశంసించారు.

## అన్నదానం మహాదానం అన్నదాత శుఖీభవ

**అన్నపూర్ణ స్వచ్ఛంద సేవ వారి ఆధ్వర్యంలో 677వ రోజు అన్నదానం..**



ప్రజాతీర్పు,వేములవాడ ఏప్రిల్ 30

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 677వ రోజు వెంకటేట్టి జయ గారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అందించిన సహాయంతో మరియు శాశ్వత దాతలు నాగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు(భాను ఏజెన్సీస్)వారి మరియు సంవత్సర దాతలు తోట లక్ష్మి, మరియు కూరగాయల మధు మమత దంపతుల సహకారాలతో ఈ రోజు వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఉన్న మరియు పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్న అన్నార్తులకు యాచకులకు భోజనం ప్యాకెట్లు అందించడం జరిగిందని అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వాహకులు తోట లహరి అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ ట్రస్ట్ తరుపున నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాలకు గానూ మీ వంతు సహయ సహకారాలు అందించా లనుకునేవారు ట్రస్టు నెంబర్ 8919376459,ను సంప్రదించాల్సిశీదిగా కోరారు, ఇట్టి సేవ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తోట లహరి రాజేష్, తదితరులు పాల్గొన్నారు



## అంగరంగ వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాల జాతర

ప్రజాతీర్పు, పెద్దపెల్లి ఏప్రిల్-30

పెద్దపల్లి మండలం సబ్బితము గ్రామంలో ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మ తల్లి బోనాల జాతర గురువారం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ మహోత్సవం సందర్భంగా గ్రామం మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. జాతరకు గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు, ముదిరాజ్ కులస్తులు భారీ సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు మోసుకుని వచ్చి సమర్పించగా, భక్తులు తమ మొక్కలు తీర్చుకుని "చల్లగా చూడమ్మ తల్లి" అంటూ భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. కుటుంబ సమేతంగా పాల్గొన్న భక్తులు తమ కోరికలను అమ్మవారికి వినిపించి ఆశీర్వాదాలు కోరారు. మూడు రోజుల పాటు కొనసాగిన ఈ జాతరలో పంబాల వారి ఒగ్గు డోలు, జానపద కథలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద భక్తులు గుమిగూడి ఆధ్యాత్మిక, సాంప్రదాయ కార్యక్రమాలను ఆస్వాదించారు. జాతర సందర్భంగా గ్రామంలో భక్తి, ఆనందం, ఐక్యత ప్రతిఫలిస్తూ ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు విజయ రామారావు పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి సర్పంచ్ నూనె సరోజన రమేష్, మాజీ సర్పంచ్ సదయ్య, చుంచు కిష్టయ్య, సామాజిక సేవకుడు ఊదరి లక్ష్మణ్, ముదిరాజ్ కులస్తులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమ్ రిజిస్ట్రేషన్'పై అవగాహన సదస్సు

ప్రజాతీర్పు, జమ్మికుంట

జమ్మికుంట పట్టణ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో స్థానిక వినాయక గార్డెన్ లో'ఉద్యమ్ రిజిస్ట్రేషన్' ప్రక్రియపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో,టీఎల్ఎఫ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కరీంనగర్ పిడి స్వరూప రాణి,ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ భారత ప్రభుత్వం సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం, వ్యాపార సంస్థల పెట్టుబడి, వార్షిక టర్నోవర్‌ను ప్రాతిపదికగా తీసుకుని వాటిని వర్గీకరిస్తూ,వ్యాపార లావాదేవీలను సులభతరం చేసేందుకు, ప్రభుత్వ పథకాలు పొందడానికి ప్రతి యంఎస్ఎంఈ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ద్వారా శాశ్వత గుర్తింపు పొందాలని వారు సూచించారు. ఈ రిజిస్ట్రేషన్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, చిరు వ్యాపారులు దీనిని వినియోగించుకోవాలని కోరారు. వ్యాపార రంగంలో పారదర్శకత, ప్రభుత్వ చేయూత అందాలంటే ప్రతి చిన్న, మధ్య తరహా పరిశ్రమ తప్పనిసరిగా ఉద్యమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డీఎంసీ శ్రీవాణి, డీపీఎం సతీష్, ఇంచార్జి టి.ఎం.సి. మల్లీశ్వరి, సీఎల్ఆర్పీలు మంజుల, జ్యోతి, ఆర్పీలు, ఓబీలు, శరత్ పలువురు పాల్గొన్నారు



ప్రజాతీర్పు
The people's Verdict
శుక్రవారం, 01 మే, 2026

# విద్యుత్ సమస్యలను పరిష్కరించేలా చర్యలు

## అంబలి, మజ్జిగ వితరణ

**అంబలి,మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించిన నగర మేయర్ కొలగని శ్రీనివాస్**



ప్రజాతీర్పు, కరీంనగర్

హిందూ సనాతన ధర్మ సేవా సమితి ఆధ్వర్యంలో 49వ డివిజన్ భాగ్యనగర్ కాలనీలోని యూనియన్ బ్యాంక్ ముందు ప్రతిరోజు అంబలి, మజ్జిగ వితరణ చేపట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు.. గురువారం రోజున గాండ్ల మహదేవ్ పుట్టినరోజు సందర్భంగా 49వ డివిజన్లోని భాగ్యనగర్ లో అంబలి వితరణ చేపట్టారు. ఇట్టి అంబలి వితరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగని శ్రీనివాస్ మాట్లాడుతూ ఎండాకాలంలో వేడిమిని తట్టుకోవాలంటే అంబలి ,మజ్జిగ పండ్ల రసాలు తీసుకోవాలని సూచించారు. భాగ్యనగర్లో మజ్జిగ, అంబలి వితరణ కార్యక్రమం చేపట్టడంఅభినందనీయమన్నారుఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎన్నం లక్ష్మీ ప్రకాష్, బండ రమణారెడ్డి, బోయిన్పల్లి ప్రవీణ్ రావు, గాజా రమా శివరాం, కర్రే పద్మ అనిల్. సనాతన ధర్మ సేవా సమితి సభ్యులు భూమ రావు, ఈగం రవికుమార్, నారోతం రెడ్డి, లంబ సుధాకర్ రెడ్డి, నలమాచూ సంతోష్, రాజు, ముదుగంటి ప్రవీణ్, ఎన్నం ప్రవీణ్, అప్పాల శ్రీనివాస్, పచ్చునూరి నరేందర్, నందెల్లి జమున, శిరీష, విజయ లక్ష్మి, అమలా తదితరులు పాల్గొన్నారు.

## "మిషన్ వాత్సల్య " సేవల కోసం దరఖాస్తు చేసుకోవాలి



ప్రజాతీర్పు,కరీంనగర్

ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా బాల భద్రత వారోత్సవాల్లో సందర్భంగా "దత్తత సహాయ కేంద్రం "గురించి కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్లో ఆర్టీసీ డ్రైవర్లకు, కండక్టర్లకు బస్సుల్లో ప్రయాణం చేసేటటువంటి ప్రయాణికులకు లీగల్ గా మహిళా శిశు సంక్షేమ శాఖ లోని "మిషన్ వాత్సల్య " సేవల ద్వారా దంపతులు దరఖాస్తు చేసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రాజేశం, కంట్రోలర్ శ్రీనివాస్ చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ గారు, మిషన్ వాత్సల్య సిబ్బంది సిబ్బంది సాదినేని రమేష్ చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధి సుందరగిరి సాయికిరణ్ గౌడ్ ,ప్రయాణికులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ



ప్రజాతీర్పు, మానకొండూర్

తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో వంగర కనకలక్ష్మీ అనే లబ్ధిదారుకు చెందిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు. బిల్లుల విషయంలో ఆందోళన చెందవద్దన్నారు. దశల వారీ బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్హోత్ర, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గోదారి శోభారాణి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గోదారి తిరుపతి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు నోముల అనిల్ కుమార్, గోదారి రాజమల్లు, ఇనుకొండ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాతీర్పు,కరీంనగర్

నగరపాలక సంస్థ లో విద్యుత్ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు.కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం రోజు ఛీఫణజూ, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో పెండింగ్ లో ఉన్న పోల్స్ షిఫ్టింగ్ పనులు, అవసరమైన చోట కొత్త ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు. పలు చోట్ల ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ల పవర్ లోడ్ తగ్గించుట, నగరపాలక సంస్థ విద్యుత్ వినియోగంలో తలెత్తుతున్న సమస్యలు తదితర అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించి... పలు సూచనలు చేస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... విద్యుత్ శాఖ, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో తనిఖీలు చేపట్టి... విద్యుత్ వినియోగంలో సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీస్కోవాలన్నారు. నగరలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన టాన్స్ ఫార్మర్లకు అధికంగా ఉన్న పవర్ లోడ్ ను నియంత్రింత్తే... చార్జీల భారాన్ని తగ్గించేలా చర్యలు తీస్కోవాలన్నారు. విద్యుత్ వినియోగం లో అంతరాయం కలగకుండా చర్యలు తీస్కోని... సమస్యలను పరిష్కరించాలని అన్నారు. నగరపాలక సంస్థ ద్వారా నూతనంగా నిర్మాణం చేస్తున్న లైబ్రరీ బిల్డింగ్, ఐసీసీసీ బిల్డింగ్, కాశ్మీర్ గడ్డ రైతుబజారు తదితర ప్రాంతాల్లో నూతన ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసి... విద్యుత్ కనెక్షన్లు త్వరగా ఇచ్చేలా నగరపాలక సంస్థ, విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీస్కోవాలన్నారు. నగర వ్యాప్తంగా ఇతర అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్థంబాలను తరలించాలన్నారు. చాలా రోజులుగా పోల్స్ తరలింపు పనులు పెండింగ్ లో ఉన్నాయని... వాటిని వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి నగర ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో చెట్ల కొమ్మలు నరికేసే సమయంలో నగరపాలక సంస్థ కు సమాచారం తప్పక అందించాలన్నారు. చెట్లను నరికి రోడ్ల పై వదిలేస్తే వాహనదారులు, ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.?"నగర అభివృద్ధి పనుల్లో విద్యుత్ శాఖ పాత్ర కీలకమని...పెండింగ్లో ఉన్న పనుల వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకుండా...క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. నిర్దేశించిన గడువులోగా పెండింగ్ పనులన్నీ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ సంజీవ్ కుమార్, డీఈ అరుణ్, ఏఈ గఫూర్, విద్యుత్ శాఖ ఎస్ఈ రవీంధర్, ఈఈ రాజం, ఏఈ

## 961 మార్కులతో మెరిసిన షైనీ

**మల్లారెడ్డిపల్లికి గర్వకారణం**



ప్రజాతీర్పు, వీణవంక

కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కర్రే షైనీ తన ప్రతిభతో అందరి ప్రశంసలు అందుకుంది. ఇంటర్ బైపీసీ విభాగంలో 961 మార్కులు సాధించి మెరిసింది.ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్ఐ సతీష్ ఆమెను ఘనంగా సన్మానించారు. శాలువాతో గౌరవించి అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కృషి, పట్టుదల ఉంటే విద్యార్థులు గొప్ప విజయాలు సాధించగలరని పేర్కొన్నారు.షైనీ విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని వారు తెలిపారు. కుమార్తె విజయంపై తండ్రి సాయిలు ఆనందం వ్యక్తం చేస్తూ, ఆమె కృషి ఫలించిందని గర్వంగా తెలిపారు.ఈ విజయంతో మల్లారెడ్డిపల్లి గ్రామం గర్వపడుతోంది. షైనీ సాధించిన ఫలితం గ్రామానికి గౌరవం తెచ్చింది.

## నూతన సీఐ సురేష్‌బాబుకు ఘన సన్మానం

ప్రజాతీర్పు,మెట్ పల్లి

మెట్‌పల్లి సర్కిల్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన సురేష్‌బాబును జగిత్యాల జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎశమేని గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఏఐటీయూసీ నాయకుడు ఎండి ఉస్మాన్‌తో పాటు హమాలి సంఘం నాయకులు కాశీపాక శంకర్, జి సంతోష్, పెయింటింగ్ సంఘం ఉపాధ్యక్షులు కాతా వినయ్, ఓడల రాకేష్‌లు పాల్గొన్నారు.




## కరీంనగర్‌లో ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం

ప్రజాతీర్పు, కరీంనగర్,

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలంపాటు విశేష సేవలందించిన ఏడుగురు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం గురువారంనాడు కరీంనగర్ కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. కరీంనగర్ పోలీసు కమీషనరేటు కరీంనగర్ వన్ టౌన్ పోలీసు స్టేషన్ నుండి ఎస్సై ఏ సత్యనారాయణ, సిఎస్బి నుండి ఎస్సై డి శ్రీనివాస్ , ఏ ఆర్ విభాగం నుండి సర్దార్ భగవాన్ సింగ్, మానకొండూరు పోలీసు స్టేషన్ నుండి ఏఎస్సై ఖాజా జమాలుద్దీన్ , ఏఆర్ విభాగం నుండి ఏ ఆర్ ఎస్సై పి లక్షయ్య , కొత్తపల్లి పోలీసు స్టేషన్ నుండి ఏఎస్సై హెచ్ వెంకటరమణ , ఏఆర్ అట్టాచ్డ్ హెడ్ కానిస్టేబుల్ రంగస్వామి లు పదవీ విరమణ పొందారు.కరీంనగర్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అడిషనల్ డిసీపీ మాట్లాడుతూ, అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా, నిబద్ధతతో పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని, ఆ సహకారం వల్లే వారు సమర్థవంతంగా పనిచేయగలిగారని గుర్తు చేశారు. పదవీ విరమణ తర్వాత అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.